


## అవార్డులు అందుకుంటున్న డీపీఎస్ విద్యార్థులు

హనుమకొండ రూరల్, ఆగస్టు 18: సృజనోత్సవ్ -2023 సాంస్కృతిక కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్) విద్యార్థులు పాల్గొని పలు అవార్డులు సాధించారని పాఠశాల చైర్మన్ రవికిరణ్‌రెడ్డి తెలిపారు. స్వర్ మహతి కళా పరిషత్ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన పోటీల్లో డీపీఎస్ విద్యార్థులు పాల్గొని అవార్డులు గెల్చుకున్నారు. డాక్టర్ ఆదిత్య కిరణ్, పద్మశ్రీ డాక్టర్ ఎల్ల వెంకటేశ్వర్‌రావు, సామాజికవేత్తలు ఇవి.శ్రీనివాసరావు, దైవజ్ఞశర్మ, మిరియాల రాఘవరావు చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నట్లు ఆయన తెలిపారు. బహుతులు పొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పిళ్లై మంజుమోల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపాల్ డి.కిరణ్మయి, ఉపాధ్యాయులు అభినందించారు.

వరంగల్ వాయిస్

Evening Daily

www.warangalvoice.net

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 55 సోమవారం | 21 ఆగస్టు 2023 | పేజీలు : 09 | వెల రూ. 5


# డీపీఎస్ వరంగల్‌కు పతకాల పంట

**వరంగల్ వాయిస్, పెద్ద పెండ్యాల్:** స్వర మహతి కళా పరిషత్ సంస్థ ప్రతీ ఏడాది ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే సృజనోత్సవ్ సాంస్కృతిక పోటీలలో డీపీఎస్ వరంగల్ విద్యార్థులు పతకాల పంట పండించారని పాఠశాల చైర్మన్ రవికిరణ్ రెడ్డి తెలియజేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో డాక్టర్ ఆదిత్యకిరణ్, పద్మశ్రీ డాక్టర్ ఎల్ల వేంకటేశ్వరరావు అధ్యక్షతన సామాజికవేత్తలు ఈవీ శ్రీనివాస రావు, దైవజ్ఞ శర్మ, మిరియాల రాఘవరావు చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఇన్ స్ట్రు మెంట్స్ కీ బోర్డు సబ్ జూనియర్ విభాగంలో వెలిగాటి సూర్య నరసింహా రెడ్డి (మొదటి బహుమతి), ఫోక్ డాన్స్ సబ్ జూనియర్ విభాగంలో జీ. క్రితివేన్య (ద్వితీయ బహుమతి), కూచిపూడి ఆన్ లైన్ సబ్ జూనియర్ విభాగంలో మేదరబోయిన సనయకృతి (తృతీయ బహుమతి), కూచిపూడి ఆన్లైన్ జూనియర్ విభాగంలో గూడె స్నిగ్ధ సిరిమల్లి, బి.సుదీర్ రావు లు మొదటి బహుమతి, కూచిపూడి ఆన్ లైన్ సూపర్ జూనియర్ విభాగంలో కరుణగంటి ధ్రువిక మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. కూచిపూడి ఆన్లైన్ యంగ్ టాలెంట్ హంట్ పేరిట




ప్రత్యేకంగా నిర్వహించిన పోటీలో చిన్నారి వెలిగాటి శ్రేయా రెడ్డి కూచిపూడి ఆన్ లైన్ యంగ్ టాలెంట్ అవార్డు గెలిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బహుమతులు పొందిన విజేతలను ప్రిన్సిపాల్ పిళ్ళై మంజుమోల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.